



# Voice of Jagadguru

advaitam paramanandam

an e-magazine on advaita



## Jagadguru Vani అనుగ్రహ భాషణం సరైన మార్గంలో ఉండండి

భగవాన్ శ్రీకృష్ణ పరమాత్మ గీతలో ఏమన్నారంటే :

**యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః |**

**స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే ||**



అంటే, ఇతరులకు సరైన మార్గాన్ని చూపించగల సామర్థ్యం ఉన్నవారిని ప్రజలు అనుసరిస్తారు. శ్రేష్ఠులు ఏది ఆచరిస్తారో, దానినే సామాన్య జనులు కూడా ఆచరిస్తారు. అందువల్ల, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు ఎల్లప్పుడూ ధర్మ మార్గంలోనే నడవాలి. వారు కొంచెం తడబడితే, అది ఇతరులను కూడా బాగా ప్రభావితం చేస్తుంది.

కాళిదాసు మహాకవి విరచిత రఘువంశ మహా కావ్యంలో, దిలీప చక్రవర్తి 99 అశ్వమేధ యాగాలను పూర్తి చేశాడు. వందో యజ్ఞం ప్రారంభమవుతున్నది. అది పూర్తయిన తర్వాత, అతను ఇంద్ర పదవిని పొందగలడు. కానీ దేవేంద్రునికి అది ఇష్టం లేదు, అందుకని యాగాశ్వమును బంధించినాడు. ఈ సమయంలో, దిలీప చక్రవర్తి కుమారుడైన యువరాజు రఘు మహారాజు, దేవేంద్రునితో ఇలా అంటాడు...

पथः श्रुतेर्दर्शयितार ईश्वरा मलीमसामाददते न पद्धतिम् ||

"శ్రేష్ఠులు ఇతరులకు సరైన మార్గాన్ని చూపించవలసి ఉంటుంది, తమంతట తాము తప్పుడు పనులకు పాల్పడరు. వారు అలా చేయగలరా?"

కాబట్టి, ఎవరైనా ఏ స్థానంలో ఉన్నా, ధార్మిక మార్గాన్ని అనుసరించాలి. మరోవైపు, దానిని పాటించక, తనను ఎవరూ ప్రశ్నించరని భావించి తప్పుడు పనులు చేసిన వారిని ఎవ్వరూ క్షమించరు, గౌరవించరు. ప్రతి ఒక్కరూ ఈ సత్యాన్ని గ్రహించి, హోదాతో, స్థాయి తో సంబంధం లేకుండా సన్మార్గంలో నడుస్తూ శ్రేయస్సును పొందండి. **జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి**
**శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.**

[నమామి భగవత్పాదం]

## అధ్యాయం 7. శంకరుడు ఇతర తత్త్వాలను ఖండించడం



ఈశ్వరుడువేరు, జీవుడు వేరు అని, అంతిమ సమయంలో ఈశ్వరుని గుణాలు జీవంలోకి చొచ్చుకుపోతాయని చెప్పిన పాశుపతులు, తమ సిద్ధాంతాన్ని ఖడించమని శంకరునికి సవాలు విసిరినారు.

శంకరులు తమ లేఖనాల మరియు వాటి వివరణల సహాయంతో, వారి సిద్ధాంతాన్ని వివాదాస్పదంగా మార్చారు మరియు మోక్షం, సమయానికి సంబంధించిన సంఘటనగా పరిగణించబడితే, కాలక్రమేణా అన్ని ఇతర సంఘటనల మాదిరిగానే ముగింపును కలిగి ఉండాలని సమాధానం ఇచ్చారు. అతను కూడా 'ఈశ్వరుని యొక్క స్వాభావిక గుణాలు జీవంలోకి వెళితే, ఆ ఒక్క గుణమే ప్రవేశించదు. అన్ని గుణాలు జీవంలోకి ప్రవేశిస్తే, భగవంతుడు పశుపతి అజ్ఞాన వ్యక్తి ఆత్మగా మారుతాదని అర్థం. ఆ విధముగా తన శక్తివంతమైన వాదనల ద్వారా పాశుపతుల గర్వం అణచి వేయబడింది.

ఆ విధంగా ఒక గొప్ప గురువు, వివాదాస్పద వ్యక్తులకు భయానకంగాను మరియు ఇతర వ్యక్తులకు ఆరాద్యుడుగను కనిపించినాడు. ప్రస్థానత్రయంపై ఆయన చేసిన వ్యాఖ్యానాలు ఉపనిషత్తులచే ప్రకటించబడిన ఆత్మ, సర్వవ్యాప్త శక్తి గురించిన నిజమైన అవగాహనను ప్రజలలో పునరుద్ధరించబడినాయి. వేదాలు మరియు ఉపనిషత్తులలో పొందుపరచబడిన నిజమైన ఏకీకృత భావనలను వెదజల్లుతూ, విస్తృతంగా ప్రబలంగా ఉన్న తప్పుడు వాదనలు మరియు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా శంకరుడు తన వ్యాఖ్యానాల ద్వారా పోరాడిన పోరాటాన్ని మాధవీయ శంకర విజయం అద్భుతంగా చిత్రీకరిస్తుంది –

బౌద్ధులు తమ నిహిలిజం విధానం ద్వారా 'ఆత్మ యొక్క ఉనికిని దాదాపుగా వధించినారు. ఏది ఏమైనప్పటికీ, న్యాయ వైశేషిక వ్యవస్థ స్థాపకుడు అయిన కనడ, ఆత్మ యొక్క ఉనికిని, తెలుసుకోగల మరియు ఇష్టపడే శక్తులతో ఒక నిర్దిష్టమైన అస్తిత్వంగా స్థాపించినాడు. వైదిక ఆచారాల యొక్క తత్వశాస్త్ర స్థాపకుడు కుమారిల భట్టు, మనిషి తన గమ్యాన్ని చేరుకోవడానికి దిశను చూపించాడు, కానీ అతన్ని వైదిక కర్మలకు బానిసగా చేశాడు. రక్షింపబడిన సాంఖ్యులు ప్రకృతి మరియు పురుష అనే పరమాత్మ యొక్క అధమ మరియు ఉన్నత స్వభావం యొక్క సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చారు. పతంజలి ప్రాణ నియంత్రణపై తమ బోధనలను ముందుకు తెచ్చారు. భౌతికవాద చార్వాకులు ఆత్మను అస్సలు గ్రహించలేదు మరియు ప్రతిదీ పంచ మహా భూతాలకు ఆపాదించారు. పరమాత్మతో వ్యక్తిగత ఆత్మను గుర్తించాలనే సిద్ధాంతం ద్వారా ఆత్మను అటువంటి దయనీయ స్థితి నుండి పరమాత్మ స్థితికి పెంచినది శ్రీ శంకరులు మాత్రమే.' వివాదాలు చెలరేగాయి కానీ, అటువంటి వివాదాలు మరియు విమర్శకుల దాడులు అతని వ్యాఖ్యానాల ఔన్నత్యాన్ని ఎత్తిచూపడానికి మాత్రమే తోడ్పడ్డాయి... (తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ)
**"Namami Bhagavatpadam' - Source: Sri Madhaviya Shankara Digvijayam by Sri Vidyaranya**

Our mail ID : info@voiceofjagadguru.com

||आत्मबोध:|| ||ātmabodha:|| తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ




अज्ञानान्मानसोपाधेः कर्तृत्वादीनि चात्मनि ।

कल्प्यन्तेऽम्बुगते चन्द्रे चलनादि यथाम्भसः ॥ २२ ॥

అజ్ఞానాన్మానసోపాధేః కర్తృత్వాదీని చాత్మని .

కల్ప్యంతేఽమ్బుగతే చంద్రే చలనాది యథాంభసః .. 22 ..

కదులుచున్న నీటి యందు ప్రతిబింబించుచున్న చంద్రున్ని చూచి కొందరు చంద్రుడు కదులు చున్నాడు అని తలచు చుందురు. అట్లే వివేకము లేని వారు మనస్సు చేయు కర్తృత్వ పనులన్నిటినీ ఆత్మకు ఆపాదిస్తూ అది ఆత్మ స్వభావంగా భావిస్తూ వుంటారు.

रागेच्छासुखदु:खादि बुद्धौ सत्यां प्रवर्तते ।

सुषुप्तौ नास्ति तन्नाशे तस्माद्बुद्धेस्तु नात्मनः ॥ २३ ॥

రాగేచ్ఛాసుఖదుఃఖాది బుద్ధౌ సత్యాం ప్రవర్తతే

సుషుప్తౌ నాస్తి తన్నాశే తస్మాద్బుద్ధేస్తు నాత్మనః .. 23 ..

Jagadguru Sri Sri Sri Vidhushekhara Bharati Mahaswamiji offered worship at the temple of Lord Rishyashringeshwara at Kigga near Sringeri on Feb 2, 2023.

బుద్ధి లేదా మనస్సు పని చేస్తున్నంత కాలం మమకారం, కోరిక, ఆనందం, బాధ మొదలైనవి ఉంటాయని భావిస్తారు. మనసు ఉనికిని కోల్పోయినప్పుడు అంటే గాఢ నిద్రలో అవి గ్రహించబడవు. అందువలన అవి ఆత్మకు సంబంధించినవి కావు, మనస్సుకు మాత్రమే చెందుతాయి.

(Will continue….)

Our mail ID : info@voiceofjagadguru.com

## Aparokṣānubhūtī అపరోక్షానుభూతి

आत्मनस्तत्प्रकाशत्वं यत्पदार्थावभासनम् ।
नाग्न्यादिदीप्तिवद्दीप्तिर्भवत्यान्ध्यं यतो निशि ॥ २२॥

ఆత్మనస్తత్ప్రకాశత్వం యత్పదార్థావభాసనం .
నాగ్న్యాదిదీప్తివద్దీప్తిర్భవత్యాంధ్యం యతో నిశి .. 22..




ఆత్మ యొక్క తేజస్సు అన్ని వస్తువుల యందు, అన్ని అవస్థల యందు ప్రకాశిస్తూనే వుండును. దాని తేజస్సు స్వయం ప్రకాశమైనది, అది అగ్ని వంటిది కాదు, ఎందుకంటే అగ్ని దీపాలు ఉన్నప్పటికీ రాత్రిపూట ఏదో ఒక చోట చీకటి ఉంటుంది.

(Jagadguru worshipping Lord Kalaseshwara, at Kalasa Vijayayatra May 27, 2011)

देहोऽहमित्ययं मूढो मत्वा तिष्ठत्यहो जनः ।
ममायमित्यपि ज्ञात्वा घटद्रष्टेव सर्वदा ॥ २३॥

దేహోఽహమిత్యయం మూఢో మత్వా తిష్ఠత్యహో జనః .
మమాయమిత్యపి జ్ఞాత్వా ఘటద్రష్టేవ సర్వదా .. 23..

మట్టి కుండను చూసే వ్యక్తి కుండ నాది, అని అనుకున్నట్లుగా మూర్ఖుడైన వ్యక్తి శరీరం నాది అని అనుకుంటూ అజ్ఞానంగా మరలా తానే శరీరం అనే భావనతో తృప్తి పడటం ఎంత విడ్డూరం! శరీరం వేరు, ఆత్మ వేరు.

ब्रह्मैवाहं समः शान्तः सच्चिदानन्दलक्षणः ।
नाहं देहो ह्यसद्रूपो ज्ञानमित्युच्यते बुधैः ॥ २४॥

బ్రహ్మైవాహం సమః శాంతః సచ్చిదానందలక్షణః .
నాహం దేహో హ్యసద్రూపో జ్ఞానమిత్యుచ్యతే బుధైః .. 24..

నేను పర బ్రహ్మమునే, ఎందుకంటే నేను సమదృష్టి గలవాణ్ణి, సమతౌల్యం కలిగినవాడిని, స్వభావరీత్యా సంపూర్ణ అస్తిత్వం, జ్ఞానం, శాంతము, ఆనందము కలిగిన వాడ్ని. నేను జడ పదార్థామైన శరీరాన్ని కాదు. అన్న ఆలోచననే బుద్ధిమంతులు యదార్ధమైన జ్ఞానం అంటారు.

(Will Continue..)

Our mail ID : info@voiceofjagadguru.com

## శృంగేరి లేఖలు (Letters of Sringeri)

**Source: "Glimpses of Grace"**

జగద్గురువులు శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి వారి ఆశీస్సులతో ......

### రైలు ప్రమాదం నుంచి ఎలా బయట పడ్డాడు ?





సంక్షోభ సమయంలో ఆచార్యుల వారిని గుర్తు తెచ్చుకోవడం వలన, స్మరించుకోవడం వలన, అల్లకల్లోలమైన మనస్సును మనం ఎలా శాంత పరచుకోవచ్చును మరియు సరైన సమయానుకూల చర్య తీసుకోవడానికి అది ఎలా సహాయపడుతుందో, మన బుద్ధి ఎలా ప్రచోదనం అవుతుందో క్రింది ఎపిసోడ్ మనకు విపులంగా వివరిస్తుంది.

ఓ మధ్య వయస్కురాలైన మహిళా భక్తురాలు కొంతకాలంగా స్తబ్ధత, వ్యాకులతకు గురి అయివున్నది మరియు ఆచార్యుల వారి అనుగ్రహం తో పూర్తిగా నయమైనది. కానీ ఆమె చుట్టు ప్రక్కల జరిగే ఏ చిన్న దుఃఖకరమైన సంఘటనకు కూడా ఆమె తట్టుకోలేక పోవుచున్నది, అది మరలా ఆమెలో నిరాశను ప్రేరేపిస్తున్నది. లేకపోతే ఒక ఉజ్వల భవిష్యత్తు గల, ఉత్సాహభరితమైన మరియు ప్రతిభావంతురాలైన మహిళకు ఈ అతి సున్నితమైన సమస్యను ఎలా కలిగినది?

ఈ సంఘటన 2019 ఏప్రిల్‌లో జరిగినది, ఆ మహిళ తన భర్త, కొడుకుతో కలిసి ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన ఘృష్ణేశ్వర్ లో అద్భుతమైన దర్శనం పొందిన తరువాత ఔరంగాబాద్ నుండి ముంబైకి తిరిగి వస్తున్నారు. తెల్లవారుజామున 4 గంటలకు. వారు కల్యాణ్ లో దిగడానికి సమాయుత్తమౌతుండగా, భర్త ఒక బ్యాగ్ తీసుకొని వెళ్లి ప్లాట్‌ఫాం వైపు తనిఖీ చేయడానికి తలుపు దగ్గర నిలబడ్డాడు. ఆమ్బివలీ తరువాత రైలు వేగాన్ని తగ్గించినది, నెమ్మదిగా

Our mail ID : info@voiceofjagadguru.com







నడుస్తున్నది. కుతూహలముతో తలుపు నుండి చూస్తున్న భర్తకు, హఠాత్తుగా ఎవరో బయట నుండి ఏదో విసిరినట్లుగా అనిపించింది, అది అతని తలపై గట్టిగా తగిలి, అతను తన సమతుల్యతను కోల్పోయి, రైలు నుంచి ప్రక్క పట్టాల మీద పడిపోయాడు.

లోపల ఇవన్నీ తెలియని అతని భార్య, మంచి దర్శనం పొందినందులకు సంతోషంగా, భర్త కోసం ఎదురుచూస్తూ శ్లోకాలను పఠిస్తోంది. కొంత సమయం తరువాత ఆమె తన భర్తను వెతుక్కుంటూ తలుపు దగ్గరకు వచ్చింది. ఆమె అక్కడ బ్యాగ్ చూసింది కానీ అతన్ని కనుగొనలేకపోయింది. అతను తప్పనిసరిగా వాష్ రూమ్‌కు వెళ్లి ఉంటాడని అనుకుంటూ, అక్కడే వేచి వున్నది, కాని వాష్ రూమ్‌ల నుండి అపరిచితులు బయటకు రావడాన్ని చూసింది కానీ భర్త రాలేదు. ఆదుర్దా పెరిగింది, చుట్టుపక్కల ప్రజలను విచారించింది. ఒక సహ-ప్రయాణికుడు అతను రైలు నుండి పడిపోయాడని చెప్పినప్పుడు, ఆమె తన మొబైల్‌తో పిచ్చిగా ప్రయత్నించింది, కాని అవతల ప్రక్క ఫోన్ ఎత్తలేదు, ఫోన్ పడిపోయి ఉండవచ్చు లేదా విరిగిపోయి ఉండవచ్చునని ఆమె గ్రహించింది. గొలుసు లాగమని వెంటనే ఆమె ఒకరిని అభ్యర్థించింది. రైలు వేగము తగ్గిన తరువాత, ఆమెకు వెంటనే స్ఫురణకు వచ్చినది ఆచార్యుల వారే. కన్నీళ్లతో 'గురు దేవా' అంటూ ఏడుస్తూ తన భర్తను రక్షించమని 'గురు పాదుకా స్తోత్రం' చదవడం ప్రారంభించింది. సమీపంలో నిలబడి ఉన్న ఒక బాలుడు రైలు ఎక్కిన వ్యక్తిని గుర్తించినాని తెలిపినాడు.

దాదాపు 10 నిమిషాలు గడిచిపోయినవి, అకస్మాత్తుగా ఆమె భర్త నుండి ఫోన్ వచ్చింది, అతను రైలు ఎక్కినాడని మరియు గార్డ్స్ క్యాబిన్లో సురక్షితంగా ఉన్నానని చెప్పాడు. అతన్ని కల్యాణ్ స్టేషన్‌లో కలవమని ఆమెను కోరాడు.

కళ్యాణ్ స్టేషన్ చేరుకున్న తరువాత, భర్త కలుసుకున్నాడు మరియు అతను ఎలా పడిపోయాడో వివరించాడు. పడిపోయిన తరువాత, రైలు నెమ్మదిగా కదులుతున్నప్పుడు, గార్డు క్యాబిన్ దాటుతుందని భర్త గ్రహించి సహాయం కోసం గట్టిగా అరిచినాడు. గార్డు గమనించి, గొలుసు లాగి అతనిని రక్షించినాడు.

అతని కళ్ళ క్రింద లోతుగా కోసుకున్నది, అతని చేతులు మరియు కాళ్ళపై అనేక గాయాలతో రక్తస్రావం అయినప్పటికీ, అతన్ని క్షేమంగా చూడటం ఆమెకు ఆనందంగా ఉన్నది. అదంతా ఆచార్యులపై ఆమెకున్న నమ్మకం వల్ల. పోలీసు ఫార్మాలిటీలను పూర్తి చేసిన తరువాత వారు డాక్టర్ వద్దకు వెళ్లి చికిత్స చేయించుకున్నారు.

ఒక వారం తరువాత ఆమె షాక్ నుంచి కోలుకొని పరిస్థితిని నెమ్మదిగా బేరీజు వేసుకున్నది, ఆచార్యుల వారు ఎలా కాపాడినారో కదా అని తెలుసుకుని ఏడుపు ప్రారంభించినది. (తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ)

శ్రీ గురో పాహిమాం...పరమ దయాళో పాహిమాం...శృంగేరి జగద్గురో పాహిమాం...శ్రీ భారతీతీర్థ పాహిమాం.. శ్రీ విధుశేఖర భారతీ పాహిమాం....దాసోహం శృంగగిరి నాథ. సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు.

Our mail ID : info@voiceofjagadguru.com

| Editorial Board | | |
|---|---|---|
| Sri P A Murali | Hon' Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It's Properties, Sringeri |
| Sri S N Krishnamurthy | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B. Vijaya Anand<br>—-------------------------------------<br>B Srimathi Veeramani | Web Director<br>—-----------------<br>Web Asst.Director & Chief Editor | Coimbatore<br>—------------------------------------------------------------------------------<br>Tirunelveli |
| K M Kasiviswanathan | Hon' Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |

# VOICE OF JAGADGURU

(An e-magazine on Advaita from Sringeri)

For free Copies please mail us: Info@voiceofjagadguru.com
https://thapas.wordpress.com/

bn

Our mail ID : info@voiceofjagadguru.com